W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక





12-3-2026

వరంగల్



05

## కేసీఆర్ క్షమాపణ చెబితే రాజీనామా చేస్తా.!

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తాను స్వయంగా తెలంగాణలో రాజకీయ వ్యవస్థను భ్రష్టు పట్టించాను అలాగే పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించి తప్పు చేశాడని తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెబితే.. ఆ మరుక్షణమే రాజీనామా చేసి ప్రజా క్షేత్రంలోకి వెళ్తానని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సవాల్ విసిరారు. అలా తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పే ధైర్యం కేసీఆర్ కు ఉందా అని ప్రశ్నించారు.తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పకపోతే మా రాజీనామాల గురించి మాట్లాడే అర్హత మీకు లేదని స్పష్టం చేశారు.

# టార్గెట్ మూడేళ్లు

- వరంగల్ భూగర్భ డ్రైనేజీ పనులు వచ్చే నెల షురూ
- రాజస్థాన్ కు చెందిన ఓ కంపనీకి పనుల అప్పగింత
- 4 నియోజకవర్గాల్లో జరగనున్న పనులు
- పీపీపీ పద్ధతిలో నిధుల సమీకరణ

05

గ్రేటర్ వరంగల్ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యూడీఎస్) ప్రాజెక్ట్ త్వరగానే పట్టాలెక్కబోతుంది. ఇటీవల ప్రభుత్వం రూ.5,257.20 కోట్లు మంజూరు చేస్తూ జీవో జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో త్వరితగతిన టెండర్ల ప్రక్రియను పూర్తి చేసి పనులు ప్రారంభించే దిశగా అడుగులు పడుతున్నాయి. వరంగల్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ఏప్రిల్‌లో ప్రారంభం కానున్నాయి. ఈ ప్రాజెక్టును 4 ప్యాకేజీలు, 9 జోన్లు, 13 సబ్‌జోన్లుగా విభజించి చేపట్టనున్నారు. దశల వారీగా చేపట్టే ఈ పనులు వచ్చే రెండు, మూడేళ్లలో పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దాదాపు గ్రేటర్ వరంగల్ పరిధిలోని నాలుగు నియోజకవర్గాల్లో ఈ పనులు చేపడుతారని తెలిసింది. ఈ పనులు రాజస్థాన్?కు చెందిన ఎన్?.కే.బిల్డ్కాన్? ప్రైవేట్? లిమిటెడ్? సంస్థ యూడీఎస్ నిర్మాణానికి అవసరమైన డీపీఆర్ ఇప్పటికే సిద్ధం చేసింది. తాజాగా వరంగల్ జిల్లా ఇంఛార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి కొండా సురేఖతో కలిసి వరంగల్ నగరాభివృద్ధి పై సమీక్షించారు.

వరంగల్, మహా బ్యూరో





02

## ఎంపీ వేం నరేందర్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే

తెలంగాణ రాష్ట్రం నుండి నూతనంగా రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన వేం. నరేందర్ రెడ్డిని కలిసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి. ఇటీవల కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యులుగా ఏకగ్రీవ ఎన్నికైన వేం నరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



06

## నిర్దేశిత లక్ష్యంతో వరంగల్ పశ్చిమ అభివృద్ధి

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధిని నిర్దేశిత లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం స్థానిక అధికారుల సమన్వయంతో ముందుకు సాగుతున్నామని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం 50వ డివిజన్ పరిధిలో రూ.1.17 కోట్ల నిధులతో చేపట్టనున్న అంతర్గత రోడ్ల తో పాటు సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి ప్రజల మధ్యలోనే ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.